క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



మాట్లాడుతున్న ఎంఈఓ శాంతయ్య

తిరుమలగిరి (తుంగతుర్తి) : విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని ఎంఈఓ ఐ.శాంతయ్య అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం మోడల్‌స్కూల్‌లో పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

11, 12న జర్నలిస్టులకు శిక్షణ తరగతులు

సూర్యాపేట : తెలంగాణా మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు జర్నలిస్టు యూనియన్ (143 హెచ్) జిల్లా అధ్యక్షుడు వజ్జె వీరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆటో బోల్తా.. నలుగురికి గాయాలు

పెన్‌పహాడ్ : ప్రమాదవశాత్తు గేదె ఎదురుగా రావడంతో ఓ ఆటో బోల్తా పడి ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అనాజిపురం సెకండ్ ఏఎన్ఎం ధనమ్మ, లింగాల గ్రామానికి చెందిన సెకండ్ ఏఎన్ఎం సుజాత, చెట్లముకుందాపురం గ్రామానికి చెందిన సెకండ్ ఏఎన్ఎం సునీత విధులు నిర్వహించుకొని ఆటోలో సూర్యాపేటకు వెళ్తుండగా గేదె ఒక్కసారిగా రోడ్డుపై రావడంతో దానిని తప్పించే క్రమంలో ఆటో పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ శ్రీనివాస్‌తో పాటు ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని స్థానికులు చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లింగయ్య మృతి పార్టీకి తీరనిలోటు

పెన్‌పహాడ్ : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు ఖమ్మంపాటి లింగయ్య(52) మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ నెమ్మాది భిక్షం, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేంధర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, మామిడి అంజయ్య, సర్పంచ్‌లు షరీఫుద్దీన్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పేర్ల శ్రీధర్, తూముల ఇంద్రసేనారావు, మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డి మృతికి మంత్రి సంతాపం

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన మాలి అనంతరెడ్డి తండ్రి మాలి ధర్మారెడ్డి బుధవారం మృతి చెందారు. దీంతో అతడి మృతదేహాన్ని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ సునిల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు వినోద్, సుమతి, నాగరాజు, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రైతాంగానికి నాణ్యమైన సేవలందించాలి

భానుపురి (సూర్యాపేట) : రైతాంగానికి నాణ్యమైన సేవలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్‌లో శ్రీ కల ఇంజనీరింగ్ ఇండస్ట్రీ షోరూంను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయన వెంట ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, అన్నపూర్ణ, వై.వెంకటేశ్వర్లు, ఆనంద్, జ్యోతి, శ్రీవిద్య ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

భానుపురి (సూర్యాపేట) : మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌చంద్ర, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్, ప్రముఖ వైద్యురాలు విజయలక్ష్మి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులు అల్పాహారం అందజేసి మాట్లాడారు. మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చట్టాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ క్రాంతి, డాక్టర్ అరుణజ్యోతి, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

25వ వార్డులో..

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని 25వ వార్డులో కౌన్సిలర్ ఆకుల కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని అంగన్‌వాడీ, ఆశ, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి బ్యాంకులో..

మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోచంపల్లి బ్యాంకులో మహిళా న్యాయమూర్తులను ఘనంగా సన్మానించారు. సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శ్రీ కిషన్, కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, సిబ్బంది మల్లికార్జున్, కవిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కండక్టర్లకు సన్మానం..

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సూర్యాపేట ఆర్టీసీ డిపో ఆవరణలో మహిళా కండక్టర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం సురేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కొనేందుకు మహిళలు చైతన్యవంతులు కావాలని ప్రముఖ న్యాయవాది పూరగాయత్రి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె.అరుణభారతి, సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.సోంబాబు, ఎస్.అనిల్‌కుమార్, క్రాంతిప్రభ, చెరుకు ఏకలక్ష్మి, అనిత, రత్నకుమారి, విజిత, జ్యోతి, వి.పద్మలీల, బిందులత, అనురాధ, నారాయణమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో..

సూర్యాపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పిట్ట రాంరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు డేగల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గోరెంట్ల సంజీవ, మండల మహిళా అధ్యక్షురాలు చారల సరిత, రఫీ, సతీష్, వేణు, బాబా పాల్గొన్నారు.

ఆత్మకూర్-ఎస్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్, బొప్పారం, పాతసూర్యాపేట, ఏపూరు గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నర్సమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు గునగంటి నీలమ్మ, గుండెబోయిన మల్లమ్మ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సోమిరెడ్డి లక్ష్మమ్మ, ఎర్ర జ్యోతి, రాములమ్మ, రమణ, నరసమ్మ ఉప్పమ్మ, జయంతి, పోరెండ్ల ఉపేంద్ర, ఒగ్గు రుకునమ్మ, గుంటి నాగమ్మ, మంగమ్మ, భద్రమ్మ, జానమ్మ, రేణుక, లక్ష్మమ్మ, భారతమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూర్-ఎస్ : నెమ్మికల్లులో ఎంవీ ఫౌండేషన్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో మహిళలకు కబడ్డీ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎంవీ ఫౌండేషన్ ఆర్గనైజర్ వత్సవాయి లలితతో పాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సానబోయిన రజిత, గంపల దావీద్, ఎంపీటీసీ దామిడి మంజుల, వెంకటరంగాచారి ఉన్నారు.


సూర్యాపేటటౌన్: యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం


తిరుమలగిరిలో చీరలు పంపిణీ చేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ ప్రవంతి

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అర్వపల్లి : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ అన్నారు. బుధవారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కుంచమర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీ నర్సయ్యయాదవ్, సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, మహిళా రైతు అలుగుబెల్లి విమలమ్మలను మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ.రవీందర్‌రెడ్డి, వీఓఏ మన్నె సుజాత, మహంకాళి సురేష్, కోఆప్షన్ సభ్యురాలు గోళ్ల స్వరూప, పి.స్వరాజ్యం, కె.మల్లమ్మ, ఎం.వెంకటమ్మ, శైలజ, ఎం.స్వప్న పాల్గొన్నారు.

జెడ్పీ చైరపర్సన్ దీపికకు సన్మానం..

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీ చైరపర్సన్ గుజ్జ దీపికను జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ తుంగతుర్తిలో సన్మానించారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్‌కుమార్ కేక్ కట్ చేశారు. అనంతరం రైతులను, సిబ్బందిని, మున్సిపల్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కౌన్సిలర్లు ప్రియలతరాము గౌడ్, పత్తెపురం సరిత, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ..

స్థానిక జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయురాలు దేశోజు రాజేశ్వరి మున్సిపల్ కార్మిక సిబ్బందికి పాఠశాల ఆవరణలో చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ రజనిరాజశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మండల విద్యాధికారి శాంతయ్య, హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతనకల్ : మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఉద్యోగ, ప్రజాప్రతినిధులను, రైతులతో పాటు వివిధ రంగాల్లో రాణించి మహిళలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం సూర్యాపేటరూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ సోమనారాయణ సింగ్ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ ఉద్యగులను శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల పరిధిలోని రామన్నగూడెంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు సాయిరాం, శ్రీకాంత్‌గౌడ్, మహిళలు వార్డుమెంబర్ జానమ్మ, సంధ్య, కవిత, సోమమ్మ, ముత్యాలి, శోభ, కౌసల్య పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక హాజరై మండల పరిధిలోని గోరెంట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి మంగను శాలువాతో సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, రైతు బంధు సమితి జిల్లా కోర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, ఎంపీడీఓ సరోజ, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని కాసా స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, కాసా సభ్యులు గొడ్డలి నర్సన్న, మంగమ్మ, యాకలక్ష్మి, సుజాత, కవిత, మౌనిక, మనోజ్, సైదులు, ధనమ్మ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో రాణించాలని సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అనంతారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉపసర్పంచ్ మైసయ్య, వార్డుసభ్యులు పరుశరాములు, ఉపేందర్‌రెడ్డి, జాని పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

నాగారం : మహిళలు స్వయం ఉపాధిలో రాణించి ఆర్థికంగా ఎదగాలని స్థానిక ఎస్‌ఐ జి.ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫర్ ఎక్సలెన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుశిక్షణ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అమరేందర్, శ్రీను, రమేష్, సాయి పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణిని బుధవారం ఎంపీడీఓ ధార శ్రీనివాస్, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, సూపరింటెండెంట్ ముత్తయ్య, ఈసీ ముక్కంటి, జానిమియా, వెంకన్న, చింతల సురేష్, టీఏఈలు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామానికి చెందిన పెద్దగట్టు ఆలయ డైరెక్టర్ మొండికత్తి దుర్గమ్మను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఈఓ కుశలయ్య, ఆలయ కమిటీ చైర్మన్ కోడి సైదులుయాదవ్, డైరెక్టర్లు జటంగి వెంకటేశ్వర్లుయాదవ్, కాసం శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.


అర్వపల్లి : జెడ్పీ చైర్‌పర్సన్‌ను సన్మానిస్తున్న జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ వీరప్రసాద్


పెన్‌పహాడ్ : అనంతారంలో మహిళలను సన్మానిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి


సూర్యాపేట రూరల్ : మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ సోమనారాయణసింగ్


అర్వపల్లి : కుంచమర్తిలో ఎంపీపీ రేణుక, సర్పంచ్ ఉపేంద్రను సన్మానిస్తున్న మహిళలు


భానుపురి : 25వ వార్డులో పారిశుద్ధ్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలను సన్మానిస్తున్న కౌన్సిలర్ కవిత


భానుపురి : మహిళా న్యాయమూర్తులను సన్మానిస్తున్న బ్యాంకు సిబ్బంది


ఆత్మకూర్-ఎస్ : నెమ్మికల్లులో లలితను సన్మానిస్తున్న ఎంఈఓ, సర్పంచ్


చివ్వెంల : దురాజ్‌పల్లిలో..


నాగారంలో సన్మానిస్తున్న ఎస్‌ఐ ముత్తయ్య

మహిళలు సాధికారత సాధించాలి


మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్

తుంగతుర్తి : మహిళలు అన్నిరంగాల్లో సాధికారత సాధించాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సభలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేంధర్‌రావులతో కలిసి పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతూ అన్నిరంగాల్లో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చేయూతనిస్తూ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం నియోజకవర్గంలోని మహిళా సంఘాలకు రూ.25కోట్ల కొత్త రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అలాగే వివిధ రంగాల్లో రాణించిన మహిళలను శాలువాలతో సన్మానించి, ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతి, ఎంపీపీలు కూరం మణి, మన్నె రేణుక, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, సీతయ్య, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏపీఎంలు, సంఘాల సభ్యులు, ఆశలు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న జెడ్పీటీసీ మామిడి అనిత

పెన్‌పహాడ్ : అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలకు పిలిచి అగౌరవపరుస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే మహిళా సదస్సుకు హాజరు కావాలని అధికారులు కోరడంతో తాను హాజరై గంటల సమయం వేచి చూసినప్పటికీ ఎంపీపీ రాకపోవడంతో బయటకు వెళ్లగానే ఎంపీపీ నెమ్మాది భిక్షం వచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆమె వాపోయారు. ఎంపీపీకి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆమె విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సమయానుకూలంగా కార్యక్రమాలను నిర్వహించే విధంగా అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


మాట్లాడుతున్న ఎంపీపీ నెమ్మాది భిక్షం

పెన్‌పహాడ్ : మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మాతృమూర్తే ప్రధానమని మాతృమూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా 57రకాలకు వ్యాధులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో మహిళల సర్వతోభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆరోగ్య మహిళ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డీఐఓ వెంకటరమణ, ఎంపీటీసీలు జానకమ్మ, జ్యోతి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శ్రీనివాస్, వైద్యాధికారి ప్రవంతి పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి


అర్వపల్లి : కొమ్మాల జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్యాడ్లు పంపిణీ చేస్తున్న జ్ఞానసుందర్

అర్వపల్లి : ప్రతిఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని టీపీసీసీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, తుంగతుర్తి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని కొమ్మాలలో గల జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.బాలునాయక్, ఉపాధ్యాయులు జి.గోవర్ధన్‌రెడ్డి, కె.జాస్వర్, పి.ఫూలన్, డి.సూర్య, టి.శ్రీనివాసులు, వై.సుధాకర్‌రెడ్డి, మంగమ్మ, సైదులు, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

తిరుమలగిరి (తుంగతుర్తి) : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జ్ఞానసుందర్ కోరారు. మండలంలోని తొండ, జలాల్‌పురం, గుండెపురి ప్రభుత్వ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం పాఠశాలలకు భారత రాజ్యాంగం పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఆలయాల అభివృద్ధికి సీఎం కృషి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

చివ్వెంల(సూర్యాపేట) : పురాతన దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో గల శ్రీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పూర్ణ కుంభంతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేశామని, గుట్టపైకి వచ్చేందుకు సీసీరోడ్ల నిర్మాణానికి మరో రూ.10లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వేదపండితులు లక్ష్మీనర్సింహచార్యులు, నాగరాజాచార్యులు, శ్రవణ్‌కుమార్ ఆచార్యులు మంత్రోచ్చరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకట్‌నారాయణ, ఎంపీపీ కుమారి బాబునాయక్, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రావు, వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ముద్ద వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.


చివ్వెంల : బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య

మంత్రికి వినతిపత్రం అందజేత

సూర్యాపేట : జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) పోస్టులకు, ఈటీ (ఎలక్ట్రికల్ టెక్నీషన్) కోర్సు చదువుతున్న ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని బుధవారం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో అభ్యర్థులలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కిశోర్, అభ్యర్థులు ఉన్నారు.

వైభవంగా శ్రీలక్ష్మితిరుపతమ్మ జాతర

సూర్యాపేట రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని కుప్పిరెడ్డిగూడెంలో శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతరలో భాగంగా బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ నాయకులు బైరెడ్డి భీమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడి పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానం

నాగారం : మండల కేంద్రంలో ఈనెల 13, 14తేదీల్లో నిర్వహించే శ్రీరేణుకఎల్లమ్మ కల్యాణోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ఆహ్వానిస్తూ బుధవారం సూర్యాపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు కల్యాణ ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా వైస్‌ఎంపీపీ మణిమాలకు ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో సోమయ్య, వెంకన్న, శ్రీరాములు, మల్లయ్య ఉన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

సూర్యాపేట : రొమ్ము క్యాన్సర్‌పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సుప్రజ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుప్రజ ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు రొమ్ము క్యాన్సర్‌పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్, గర్భసంచి ముఖద్వారా క్యాన్సర్ అధికంగా ఉన్నట్లు తెలిపారు. క్యాన్సర్‌తో ఎలాంటి ప్రాణాపాయం ఉండదన్నారు. తొలిదశలోనే క్యాన్సర్‌ను గుర్తిస్తే అత్యాధునిక టెక్నాలజీతో పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. రొమ్ములో గడ్డలు, రొమ్ములో నొప్పి, రొమ్ము నుంచి చీము, పాలు అతిగా కారడం మొదలైన సమస్యలకు పరీక్షలు చేశారు. ప్రధానంగా మహిళలు నెలసరికి పదిరోజుల ముందు తమ రొమ్ములను నొక్కి పరీక్షించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌చంద్ర, ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్‌గౌడ్, లింగరాజు, రాజేష్, వేణు, మంగ, కృష్ణవేణి, నజీయా, లక్ష్మి పాల్గొన్నారు.

కనుల పండువగా సీతారాముల కల్యాణం


తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ దంపతులు


స్వామివారి కల్యాణంలో పాల్గొని పూజలు చేస్తున్న మంత్రి, ఎమ్మెల్యే దంపతులు

నాగారం : మండలం పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అలాగే వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఎంపీటీసీ జంపాల శోభరాజు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని ప్రవంతిసతీష్, వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, ఆలయ చైర్మన్ ఆవుల సతీష్, వైస్‌చైర్మన్ మామిడి మల్లయ్య, ఆలయ ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, తాటికొండ సీతయ్య, రఘునందన్‌రెడ్డి, నాయకులు అంబయ్య, యాదగిరి, శోభన్‌బాబు, లాజర్, శేఖర్‌రెడ్డి, యాదగిరి, అర్చకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.